# బానిస బ్రతుకు

★

"శ్రీపతి"

ఇంటర్ పరీక్ష పోయింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న పరీక్ష పోయింది. నిరాశల నీడలు నిండిపోయాయి. స్వతంత్రంగా జీవించాలనే ఆశ పుట్టుక్కున విరిగిపోయింది.

ఆ నా మాత్రం చాలు — యీ దౌర్భాగ్యుని కళ్ళనుంచి నీరుకార్చేందుకు—

అందుకు తోడుగా యింట్లో నేనంటే యెందుకో పడని సవతి తల్లి, వూర్లోని మరి కొందరు నిరుత్సాహజనకమయిన మాటలాడారు.

అప్పుడు తెలిసింది. నేను ఫెయిలయి పోవడం అరిష్ట కారకమని! భయం వెన్ను తట్టింది. జ్ఞాపకమొచ్చినప్పుడల్లా గుండె దడ దడ కొట్టుకొంది.

నాన్నగారు అసహ్యించుకొన్నారు. కారాలు వెళ్ళారు.

వూర్లో మొహం పెట్టుకు తిరగటానికి భయ మేసింది. కొందరు నిందిస్తున్నారు. కొందరు అసహ్యించుకొంటున్నారు. చదువు అంటే తెలీదు. నిరక్షరాస్యులు—వాళ్ళ భావంలో తప్పి పోవడం అలావుంది మరి?

'భగవాన్! యిన్ని నిందలూ నేనే భరిం చాలా? నిజంగా తప్పుచేశానా?' నాకు నేనే—ప్రశ్నించుకొన్నాను.

తప్పు చేశానని ధృవపరచేటట్టుగా పరీక్ష పోయింది!

ఆవాతావరణాన్ని భరించలేని వ్యక్తి అక్కడి నించి తప్పుకోవడం మానసిక శాంతికి మంచిది. అందుకే కొన్నాళ్ళు యెక్కడన్నా గడిపి రావా లనుకొన్నాను.

ఎటు వెళ్ళడం? యెవరున్నారు దిక్కు?

ఈ హృదయానికి సత్యమనిపిస్తున్న విషయం యెవరి దగ్గర చెప్పుకోను? సాను భూతి చూపించి, జాలిపడే వాడెవరున్నారు?

ఆదరించే, అభయమిచ్చే, నాకోసం యేడ్చే, నవ్వే, జాలిచూపే, శ్రమించే తల్లి తడపడ ఆడు గులువేసి పడిపోయే దినాల్లోనే నా భవిష్యత్తు చూడకుండాపోయింది, తన ఆశలు తాకకుండా పోయింది. నన్ను దిక్కులేని వానిని చేసింది. సవతితల్లి యేవగింపులకీ, దూషణలకీ గురి చేసింది.

నా తల్లిని నా మూడవ యేట తినేశానట

చాలా తప్పులు చేశాను ప్రతిపనిలోను.అందుకే తిట్లుతిన్నాను యెదురివారితో, బాల్యమంతా.

ఆకలేసేది. తినుబడి వస్తువు కనపడేది. నోరూరేది!

అడిగితే యిస్తారా?

తిడతారు. కొడతారు.

ఎలాగో అప్పటి ఆకలి, కోరిక తీర్చుకొన టానికి దొంగిలాడేవాడిని ... అందుకే యింటి దొంగనయాను. దొంగతనం గురించి నింద తప్పించుకోవడం గురించి ఆలోచించేవాడిని. 'ఆమొహమూ—దొంగచూపులూ' అనేవారు పడనివారు.

నన్ను మందలించడం పిన్నమ్మకు యిష్టం లేదు.. ఏమన్నా ఆమె అంటే మారటి కొడుకుని కష్టాలు పెడుతున్నారని అంటారు. అందుకని ఆమె వీధుల్లోనా చేష్టలు గురించి, దొంగతనాల గురించి పలుగురితో విన్నవించుకొనేది. నా తరపున మదించేందుకెవరూ లేరు మరి. వంటరిగా యెప్పుడన్నా కలిస్తే 'ఒదిగి పొదిగుండు నాయనా.... మారటి తల్లి'అని చెప్పేవారు. అందుకే భక్తితో, భయంతో ఆజ్ఞానుసారినై ముందే వాడిని.ఆమె చూపులతో సుళ్ళు తిరిగేది నా హృదయం..లోకం అంటే భయమూ, జీవితమంటే అసహ్యమూ, నాలో ఆవరించాయి. ఎందు చేతనంటే—తల్లిని తిన్న పాపిని గనక. !

నామీద కసితీర్చుకోటానికి చిన్నతమ్ముడు 'అమ్మా, అన్న—' అనే సరికల్లా,' నీకేం పోడు కాలంరా' అని అమ్మ అరుపులు! తమ్ముడు నోరూ రించినట్లు తింటోంటే తీసుకోవాలనే బుద్ధి పుట్టేది. మైమరపించి తీసుకొనేవాడిని ?

నాకు మసూచికం వచ్చింది. ఇంట్లో తమ్ము లకు కూడా వచ్చింది. తగ్గింది నాకు. చిన్నతమ్ము డు చనిపోయాడు. నేను నుడినట! అదిష్టంనట! పీడనట! తమ్ముని తిన్నాను. తల్లిని తిన్నాను. అందుకే అమ్మంది. 'మంచిగేదెలన్నీ మాయమైతే గుడ్డిగేదె మహాలక్ష్మి'' అని! అందుకే పిన్నమ్మ కళ్ళు చూస్తే ఒళ్ళు జలదరిస్తుంది.

అసమర్థునికి భయాలెక్కువ!

ఆపదల్లో అప్పులూ మిత్రులు అవసరమౌ స్తారు. !

అసమర్థునికి అప్పు లెవరు ?ఆదరించాల్సిన వాళ్ళు అసహ్యించుకొంటే ?

ఇంత చేతకాని వాణ్ణి,దౌర్భాగ్యుల పుట్టిల్లు, బలహీనుల ప్రోగుని యీ ప్రపంచంలో విడిచి, పవిత్ర పౌరుషంతో కన్నవారి మాటలకు నొచ్చు కొని సహించని పరాభవం భరించలేక అమ్మ యెందుకు నూతిలో పడిపోవాలి?నన్నూ యెం దుకు—ఆమెతో తీసుకు పోలేదు? వెదికిందట! నన్ను ఎవరో ఎత్తుకొనివెళ్ళిపోయారట! నేను జీవితంలో వ్యతిరేకశక్తుల ప్రభావాలు అనుభవిం చేందుకు అతీత శక్తులు సృష్టించిన పద్మవ్యూ హంలో దూరి నూతిలో పడిపోయింది అమ్మ.

ఎక్కడికన్నా పోవాలి! ఈస్థలం. విడవాలి. యీ బాధలు మరవాలి యీ జీవితం దహారం చేసుకోవాలి. యీవ్యక్తులను మరచి పోవాలి. యీచింతల్లో, సిగ్గుల్లో, అవ మానాల్లో, అసహ్యాల్లో, క్రౌర్యాల్లో, బ్రతుకు యీడుస్తున్న క్షణాల్లో కర్కోటంగా కోరలు సాచే విషాద వార్త!

నాకై వుంచిన నామేనగోడల్ని ఎవరికో ఒక అదృష్టవంతునికి యిచ్చి పెళ్ళి చేస్తున్నారట! దౌర్భాగ్యుడిని కానూ ?

లోకం దౌర్భాగ్యులను క్షమించదు. హీన వచనాలతో, చత్కారాలతో, యీసడింపుల తో కళ్ళు బొడుస్తుంది. కన్నీటికి కరగని కఠిన పాషా ణమే లోకం! లోకం గుండెలు కొండలు! దూరపు కొండలు లోకం!

మెరుపులాంటి స్మృతి పునీతుని చేసింది రక్ష చూపింది.

ఆశతో హృదయం వికసించి కళ్ళు విప్పారి నాయి.

అమ్మదగ్గరకు వెళ్ళాలనిపించింది. అమ్మని చూడాలి—

జాలిలేని, శాంతిలేని, కర్కశమయిన, కలు షిత మయిన యీజనంలో తిరిగాను. అజ్ఞలూ, అవమానాలూ, ఆక్రందనలూ, ఆవేదనలూ, ఆందోళనలూ నా అనుభవాలలో తమ విచిత్రశక్తు లను రేకెత్తినాయి. చూసాను.భరించాను.ఎప్పు డన్నా అమ్మె జ్ఞాపకమొస్తే యేడ్చేవాణ్ణి నిద్రలో. కలలు కనే వాణ్ణి!

అమ్మ చనిపోయిన తరువాత రోగాలనించి, జబ్బులనుంచి నన్ను కడిగి కాపాడింది పెద్దమ్మ. అమ్మ! ఆమెని చూడాలని వుంది. ఆజాలి చూపుల క్రింద కన్నీరు జలజలా కార్చాలని వుంది.అమ్మ పాదాలుపట్టుకొని యేడ్వాలని వుంది. ఆమె ఒడిలో తల పెట్టుకు బావురు మనాలి.'అమ్మ, అందరూ నన్నసహ్యిస్తున్నారు. నేనెవరికోసం యెందుకు బ్రతకాలి?ఇక్కడ వుండలేను.యెటన్నా పోతాను' అని గుండె బరువంతా చెప్పేసు కోవాలి. ఆ కళ్ళనుండే తల బ్రద్దలు చేసు కొంటే నా

జీవితం సఫలమౌతుంది, ఈ అసహ్యంలో జీవచ్ఛవంలా వుండడం కంటె.

ఆలోచనలు పులకరించాయి—పురి విప్పాయి. అనుభవాలు అవధులు దాటిన అమృతత్వాన్ని కోరినాయి.

ఆశలు ఆజ్ఞాపించాయి! అనుదయించాయి! అమ్మను చూడాలి. కళ్ళు కరువుతీరా చూడాలి!

● ● ●

సోమవారం చాలా ఉదయాన్నే బయలుదేరాను. వైశాఖ వడగాడ్పులు— యెండలు. ఆ కొబ్బరి తోటలన్నీ మూగవోయినాయి. కాలిపోతున్నాయి. సూర్యకాంతులు చెంపపెట్టులా తగులుతున్నాయి. ఇసక వేడెక్కి పాదాలను కాల్చుతోంది. ఇసుకలో కాళ్ళు దిగజారుతున్నాయి. కండరాలు పీకుతున్నాయి. స్వేద బిందువులు రాలుతున్నాయి.

ఇంటివద్ద నాన్నమ్మకి చెప్పాను. అమ్మనిచూసి వస్తానని. వెన్ని వంటగదిలో పటపట పళ్ళు కొరకడం వినిపించింది. ఆమె బాధయెందుకో తెలీదు! నన్నెందుకు తన కుమారినిలా చూసుకోలేదో అర్థం కాలేదు. సృష్టి జీవుల్లో ఈ యీర్ష్యలని పోసిందేమో! లేక మనస్సులు చిన్నవి, చీకట్లవి అయి అల్పత్వంతో తయారు చేసినవో?

ఆమె ఆదరణ కోసం యెన్ని సేవలు చేశాను? ఆమె జాలికోసం ఆత్మ నెన్నిసార్లు యెదిరించాను? యెన్నెన్ని బాధలు పడ్డాను. నాలో నేడు యేర్పడిన పిరికితనం, భయం, కోపం, నిరాశ నిరూపిస్తాయి. ఆ విషమ పరిస్థితుల ప్రభావంతో మనసు అలా మారి పోయింది.

చెట్ల నీడలని వెతుక్కొంటూ నడుస్తున్నాను. పాదాలు యిసకలో వేగిపోతోంటే నీడలో చల్లబడినవరకూ ఆగి నడుస్తున్నాను. సుమారు పన్రెండు మైళ్ళుంటుంది దారి. దారి పొడుగునా చెట్లు—కొబ్బరి, మామిడి, జీడి, పనస, నేరేడు, వేప......పచ్చని ముద్దయిన చెట్లు! ఋతువుల హావభావాలు అనుభవించేందుకు పుట్టిన చెట్లు! పరిసర పరిస్థితులు చూసేందుకు అలంకరించుకొని ఆర్చుకొనే అందమయిన మూగిచెట్లు! నాలుగుమైళ్ళు నడిచాను ఈ చెట్లలో. యింకో—

మాతృ ప్రేమలతో యెర్రగా మెరుస్తుండేది అమ్మ. దేవతలూ, అపురూప విగ్రహాలు, కళలు, మానవత్వమూ కలసిన జీవితం అమ్మ స్నిగ్ధ మాధుర్యాల మార్దవాలలో, రూపలావణ్యాలతో కనిపించేవి. క్షణ క్షణం లాక్కొని 'బొజ్జీ' అని ముద్దుపెట్టుకొని, కిలకిలా నవ్వేది. వాత్సల్యం ఆమె అమృత వర్షంతో ధన్యమయింది. కొత్త జవి, ఆశ అందుకొంది. లేకుంటే నేటికింకా ఈ జీవితం ఈ రూపులో వుండేది కాదు. మన్ను అయేది'. జీవితానికి అర్థం వుందని రక్షించింది. వుందో? లేదో?

ఇన్నేళ్ళు ఏవిధి ఆజ్ఞ బంధిస్తే ఆగిపోయాను చూడకుండా. ఇక నాకు చేతకాదు. నా అంతటా ఆకోర్కె ఆవేశించి వశం చేసుకొంది. ఆ చూపుల్లో ప్రశాంతత పొందలేకుండా వుండటం వొ ఆధీనం తప్పింది.

అమ్మని చూడాలనేతృష్ణతో, నన్ను ముందుకి నెట్టుతూ వెనక్కి జారిపోతోంది యిసిక; ఎండలో, నీడలో!

కనులు వ్యాకోచిస్తున్నాయి పేరిమి.
దాహం వేస్తోంది కోర్కెలతో.
తొందర. రెక్కల్లేవు. భ్రమలో కొట్లాడుకొంటున్నాను!
ఇవి మృగ తృష్ణలు కావుకదా?
చెట్లూ — నీడలూ — యిసిక — నడక!
చెమట — దాహమూ!

నిశ్శబ్దం. మిట్ట మధ్యాహ్నం. సముద్రుడు ఘోషిస్తున్నాడు. ఎవరి సహాయాన్ని అర్థిస్తున్నాడో? ఏ అనుదిన సత్యాలు తెలియ చెప్పుతున్నాడో? ఊహూ, యేవీ కాదు. లావిడి శబ్దాలు!

సముద్రం లాంటి చల్లని తల్లి జ్ఞాపకం!
ఆ ప్రక్కనించి వెళితే చల్లగా, హాయిగా వుండేది!
కాని, దారి తప్పి తీరులు వెతకాల్సి వస్తుందేమో?
శోకం కాలి పోతోంది.
చెమట కారి పోతోంది.

ఈ సమయంలో గగనంలో మేఘరాశి కదిలింది చల్లని గాలులతో. చెట్లూ, కొమ్మలూ, రెమ్మలూ సుళ్ళు తిరిగి, కర్పూరాలు పూసి పన్నీరు స్నానం చేయిస్తే—ఆశ! మానవుని ఆశ!


అందని ఆకాశాలు—ఈ ఆశలూ!
పిడుగుల్లాంటి నిరాశలు, నిస్పృహలు వెనక—అంటుకొని.

నడిచీ—గడచీ, అలసి—సొలసీ, వలచీ—తలచి చివరకి—ఎలా అయితేనేం — —చేరాను ఆ గుంపె అమ్మ యిళ్ళు!

సేత్తిన సూర్యుడు నెత్తుర కక్కుట పూవలేదు. వడగాలి నిప్పులు చెరగటం ఆగలేదు.

అమ్మ కనిపించలేదు. ఆయింట్ల అధికారిణి అగుపించలేదు. ఇన్ని సాహసాలు, ఉత్సాహ ఫలితం యింకా నిరాశ!

నన్నెవరూ గుర్తు పట్టలేదు. పదిహేనేళ్ళ క్రితం వ్యక్తులు! జీవిత సుడిగాలుల్లో, ఐర

తల్లో, యెడారుల్లో, తుపానుల్లో, కష్టాల్లో కరిగిన ఆకుటేరాలవి. నిద్రలో మరిచి పోయిన గత మది.

అమ్మ కనిపించినా పోల్చలేనా నేను?

ఆ యిళ్ళముందు వచ్చని చెట్టుక్రింద ఆగాను, విశ్వం మూర్ఛ పోయినంత నిశ్శబ్దం! ఆ నిశ్శబ్దం అంతరాళాల్లోంచి చరిత్ర హీనులు మూగ వేదన లోని ఆందోళన......

కుక్కనన్ను చూసి 'భవు' మంది. ప్రక్కనే వున్న యెద్దు కొమ్ములు తిప్పింది పొడిచేందుకు. నాకంటే బలంగా తయారైన యువకుడు కనిపించాడు.

'నేను రా కరుణని' అన్నాను
పోల్చుకోలేదు.
'అమ్మెక్కడుందిరా?'

వెన్న, మీగడా, వేయి, పళ్ళూ మిఠాయి వాతో తినేవాడు అమ్మాయిన్నే. ఆ లేత హృదయం హృద్యంగా వుండేది. ఏడేమిటో కాఠిన్యాన్ని జారు తున్న మొహంతో, స్పర్థలతో వున్న వ్యక్తి మల్లే.......

'పెద్దమ్మ యెక్కడుంది కృష్ణా? నేను కరుణని రా'

దూరాన ఒక గుడిసె చూపించాడు మూగ వాడిలా. మాట్లాడకుండా. అక్కడ ఆగలేకపోయా ఆగుడిసె వేపు నడిచాను.

అమ్మ ఐశ్వర్యాలన్నీ యీ గుడిసెగా మారాయా?

గుడిసెలో అమ్మ యేం చేస్తోంది?

హృదయాలను మాడ్చేసే, నెత్తురుని మరగించే జ్వాలలు! ఆకు అల్లాడని స్తబ్దత. ఏటిరునా పక్షులు కన్పించడం లేదు. చెట్టుక్రింద ఆవు శోకతో యీగలని తోలుతూరొప్పుతుంది. మేక పొట్ట నెమరువేసుకొంటోంది. గుడిసెలోంచి కుక్క 'భవు' మంటూ, 'భవు భవు' మంటూ అరుస్తూ పురికింది వీరికి. 'అంబా' అంది 'లేగ' తల్లి ప్రక్క పించి.

ఆ సు సమయాన ప్రకృతి పల్లబడింది.
చల్ల చల్లగా సెలయేరంట గలగల లాడి
ప్రాకింది.

నవ్వుతో అమ్మ కనిపించింది. ఆమె పెంచ వుల్లో పెంచిన స్మృతులు కళ్ళల్లో కనిపించక పోతే అందుకోలేనేమో ఆమె నిస్సహాయ్యాన్ని పూర్వంలా కోమలంగా లేదు. నెరిసిపోయిన కౌంయు శిరోజాలు. అంతర్యంలోని వేదనంతో ముడుతలు పడింది ముఖం. కళ్ళల్లో తేజస్సు మాడిపోయి క్రుంగిపోయింది. నొసటమధ్య మెరిసే జ్యోతి అంతర్థానమయింది. ఆవేదనతో కళ్ళు గుంటలు పడినాయి. పీలికలుగా చిరిగిన బట్టలు, మాడిన ఆకారం..... అని నిస్పృహ వెనక నవ లావణ్యమ్మై, నవ పోస్మితమై పద్మిణాంగా చిగిరించింది మాతృత్వం!

'నాయినా' అని ఆలింగనంతో చేర్చుకొంది తన ఒళ్ళోని చిన్నారి పాప యీరూపం ధరించు కొంటే పారవశ్యమయిందా మాతృహృదయం.

ఆమె కన్నీరు కార్చింది—ఆనందమో—
విషాదమో?

ఆ స్వరం గతరోదనల సమ్మిళితం ....." యిన్ని దినాలు ఆమెని మరచి పోయానని, తల్లి లేని పిల్లవానిగా బ్రతికానని?

గుడిసెలోకి ప్రవేశించాం. మంచంమీద కూర్చొన్నాను. నాకాళ్ళదగ్గర కూలబడి పోయింది పాత జ్ఞాపకాలతో.

శూన్యంలోకి యోచనా దృక్కు సారించింది.

పోయిన చెల్లెల్ని మది తల్చుకొందో? విడిచిన సంపదలనే తలంచినదో?

చల్లని మజ్జిగ త్రాగాను. విసనక్రరతో విసిరింది గాలి. అమ్మ పడుకోమంది. నిద్రరాదు— అమ్మముఖంలోని తృప్తిని, ఉల్లాసాన్ని త్రాగుతూ సమయొక్క—ఆమె దీనదృక్కులతో హృదయం కంపించింది. తల్లీ పిల్లల బాంధవ్యానుభూతి లోడిపించింది. పిలిచింది.

ఆమె ఒడిలో తలపెట్టి 'అమ్మా' అన్నాను [illegible]. ఆమె కన్నీరు కారుస్తూ చూసింది. అలా చూసుకొంటూ—యుగ యుగాల బంధాన్ని బంధించింది—దీర్ఘ మౌనంలోకి. కీటకాల, నిశ్శబ్దంగా. ఎన్నో బాధలు గుండెల్లో దాచుకు న్నాయి. [illegible] మాయా [illegible] స్తంభించి పోయింది. గడ్డకట్టి పోయింది. [illegible] పోయాను నిద్రలో.

ఆమె నాయిక వాంఛిత. తల్లి మనిపోయిన తరువాత పునః ప్రతిష్ఠించింది ప్రాణం ఆ మాంసంలో.

* * *

"యీరారంతా కలిసి నీతల్లిని తినేసి నారు. నీవిక్కడుంటే నాకదే భయ్యం. పాడు బుద్ధులు పాడు రోజులు. మనుష్యులు మారిపోతున్నారు"

అమ్మ మాటలు ఆశ్చర్యకరంగా తోచాయి. అమ్మ చెప్పాక యెవరి చేతిలో నా గొంతున్నట్లు బాధపడ్డాను.

ఆమె సానుభూతి,అసహాయతల మధ్య నెమలు లాడుతోంది.

జీవితాలు మాట్లాడు కొంటున్నాం— అనంతం ప్రాణమున్నన్నాళ్ళూ జీవితం! మమతలు ప్రతిమాటు మధ్య గంభీరమయిన నిశ్శబ్దం! అలా అర్ధరాత్రికి పైగా దొర్లి పోయింది.

ఆమె ముఖం మీద ప్రతిఫలించిన భావ్యరేఖల్లో నేను—నా ఏకాంతంలోకి అమ్మ నిరీక్షణ—అన్వేషణ!


కరుడు గట్టుకు పోయింది చీకటి
నిద్రారుస్తూ బయటికి వచ్చి చూశాను
వినువీధిలో తారకలే తళతళ మెరియుచు
పోతే చైతన్య ప్రకృతికి విరుద్ధమమే శూన్యం.
వాతావరణం పరవశమై పట్టింది.

ఎంతో శాంతిగా వుంది. అలా జీవితం గడిపేస్తే అదృష్టం ఏం చేసుకోను. సానుభూతి ఒక్కటి చాలు జీవితం సాఫల్యం పొందేందుకు.

అమ్మ చిన్ననాటి దినాలు జ్ఞాపకం తెచ్చింది.

మాఘమాసం. వేకువ జాము. నదీ స్నానా కోసం వెళ్ళారట.అమ్మ కదిలితే లేచి వెంటపడేవాడి నట. నాకగా జ్ఞాపకముంది. 'అమ్మ నాతో చందమామ వస్తోందే—పరుగిడితే పరుగెడుతోంది. అమ్మా? యేమమ్మా అలా' అని అడిగావట. అమ్మ ఏం చెప్పిందో జవాబుకై తరువాత నదిలో స్నానం చేస్తూంటేఅమ్మ చీర పీటమీద అందంగా తేలింది. చూసి 'అమ్మ చీర మీద పడుకోంటా' నంటూ దానిమీద పడుకోబోయి మునిగి పోయాను అమ్మకి భయవేసింది ‧ తేలిన


రాంతీర్థ బ్రాహ్మీ నూనె
(స్పెషల్ నెం. 1) రిజిస్టర్డు



ముందు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను పట్టువలె మృదువుగాను, కాంతిగాను నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి, కండ్ల వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్ర పట్టించును.

యోగాసన చార్టు

పవిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసమువల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి.
పోస్టేజితో ధర రు. 3/— లు మాత్రమే.

శ్రీ రాంతీర్థ యోగాశ్రం
దాదర్, బొంబాయి 14.

ఉప్పుకి 'యేమల్లాది పిల్లడివా?' అని కొట్టిందట. కొట్టడం మరిలేదు. రెండోదినమే నన్ను తీసుకు పోవడానికి చిన్న మామని పంపించారు. అమ్మ కొట్టేసింది—వెళిపోతాను అని మామతో యీ పద్నార లోకి వెళ్ళిపోయాను. పదిహేను హేమంతాలు మాధుర్య హరించి పోయాయి... యిన్నేళ్ళ పాతకథలు అమ్మ చెబుతోంటే నన్ను స్మరించని రోజంటూ వుండక పోయుండాలి! చెప్పింది—యెన్నో కలలు గన్నట్టు! ఆ కలలలో మూడేళ్ళ పొట్టిగా కనిపించేవాడినట— నాతో లోకం యిన్ని మార్పులు కలిగించిందని ఆమె మనోపథంలో వూహించలేక పోయింది.

పాత బాధలు త్రవ్వుతోంది అమ్మ—

'ఆ పొద్దు మసేబుగా వున్నది. యిద్దరం జనప గుడ్డిలో కూర యేరతన్నాం. అచుట్టు ప్రక్కల యెవరూ లేరు. మేమే. పెళ్లిలు అత్తింటి కష్టాలు చెప్పుతోంది. మీనాయినమ్మ యెన్ని యిబ్బందులు పెట్టిందని? పొద్దు తిరిగిందాక సడ్డిలో గేదెలు మేపివస్తే యిక్కడికి పోయినావే అని అడిగి గంజి పోసేది.... యింటిలో వదినెల పెత్తనికం నా పెళ్లిలికి భూమ్మీద నిలకండా చేసింది. అకురాని రంపాన పెట్టారు. యిన్నిటికీ యేలాగో భరించింది పెళ్ళి..... మొగుడు కూడా నాలుగయిదుసార్లు తిట్టడం అమ్మకి, అప్పంకి తోడవడం—పెళ్ళి ఓర్చుకోలేక పోయింది. నాయినా, యిక్కడికి నీకొత్తు కూసి పట్టనడి యేల వచ్చింది. దొండపండులాంటి కొడుకుని యిలా వసేసినావేమిటి—' అని యేడిసినా చూసి కన్నోరింటేసుంది పెద్దయొచ్చి 'రా అమ్మా, అత్తోరింటికి ఎళ్ళకు నీకన్నోరింటికి రా' అని తీసుకెళ్ళినాడు. యేమయ్యిందో తెల్లారేతో మరినాకు కనపడ లేదు నీ పెళ్ళి. ఆపొద్దు మంగళారం— మసక చీకటేలకి లేచి సింది—నా పెళ్ళిలు నాకు లేకపోయింది. అరాతిరి రేయిలు బండికి యెళ్లాను. నీ అయ్య నీకు తీసికెళ్ళిపోతానంటే 'నేనున్నాను—నేను పెంచు తాను' అని తీసుకొచ్చి—' అమ్మకళ్ళు నిండి నీరు జారిపోయింది. హృదయంలో వేదన నిండిపోయి పెదవులు కదలకుండా ఆగిపోయాయి. ఆకుక్కిండా నా కళ్ళు చెమ్మగిలినాయి. అమ్మ తరువాత నాలుగదివి నేను. అవ్యక్తత భరిస్తున్నాను.

కన్నీళ్ళతో, కలతలతో నిద్ర. చీకటి విచ్చిపోయింది. చుక్కలు అంతర్ధానమయాయి. నాగుండెమీది చేతులు అమ్మ తీసివేయడంతో మెలకువ. అమ్మ 'అంబా' అని అరిచే లేగను విడిచి పాలు తీసింది. అమ్మ కసవ వూడిచింది. కళ్ళాపు చల్లింది. పాలు కాచింది. వంటింపుళ్ళ నీరు యిచ్చింది. వాకిట చెన్నీరు పెట్టింది. స్నానం చేయమంది. చెక్కెర కలిపి పాలగ్లాసు చేతిలో పెట్టింది. ఆమె యీ వృద్ధాప్యంలో కూడా యెంతో ఆరోగ్యం? ఎవరికోసం! ఎందుకు?

ఇంతలో నా స్నేహితుడు వచ్చి 'రావోయ్ అమ్మా' అడిగాడు.

'యింకా రాలేదు బాయిబా'

యెవరా బాబు? అదీ నా ప్రశ్న. ఆ సందేహం నాలో ఆగక 'అక్కడ వూర్లో వుండక లోటేకి యెందుకు వచ్చేసావమ్మా?' అన్నాను. అమ్మ వూరుకొంది.

'చెప్పవమ్మా'

'అబ్బ—' అంటూ ఆ మాటలు చెప్పలేని బాధలన్నీ చెప్పేశాయి.

'చినబాబు కొనేశాడు యీ భూములు. యింటిలో యేమున్నది తినడానికి—తోటకాపలా కాసికొని—'

బాధ అవ్యక్తమయింది.

వ్యవహారాలలో మానవత్వం నశించిన శ్రీ. యువకుడు వచ్చాడు మాసిన దుస్తులతో—వాడే బాబు అని నిశ్చయించుకోవడానికి యెంత కాలం పట్టలేదు.

'నీళ్ళు ట్టు పొన్నంకి'—

'వంచితే—'

'వడ్డించు'

'మజ్జిగ'

'మంచంమీద పరు'

నేను మంచం దిగిపోయాను.

ఆ ధ్వనులు యెన్ని సంకుచిత స్వార్థాల్లోంచి వచ్చాయో? విషం వాసనల్లా, పాము కోరల్లా వున్నాయి. ఆమాటలకి యంత్రంలా తిరుగుతోంది అమ్మ. నన్ను యెవరి కుర్రాడ నన్నా అడిగాడు కాదు. ఎంత నిర్లక్ష్యం! ధనం!

'బియ్యమయి పోయినాయి' అమ్మ చెప్పింది.

'పడుక్కొనేసరికి యిదో గోల......మొన్నే యిచ్చాను. కాకుల్లా పొట్లాలు యీ బ్రతుక్కి' ఆమాటలు వింటున్న అమ్మ మొహం చూడ లేక పోయాను. తిట్లుకీ అలవాటు పడినట్టుంది అమ్మ. పూజించాల్సిన నా మాతృదేవి. అమ్మ బాధలు చూస్తూ కాచోలేను. అమ్మ తినే తిట్లుకు నేనే కారకుడనయితే అన్నలం తక్షణం విడిచి పెట్టడం శ్రేయస్కరం! అందుకే అమ్మతో చెప్పి వెళ్ళిపోయాను. అమ్మ సాగనంపుతూ కళ్ళ నీరు పెట్టింది.

* * *

నెలరోజుల తర్వాత వచ్చాను. అమ్మను తీసుకుపోవాలనికి. తాలూకా ఆఫీసులో ఓ 'టెంప రరీ ఉద్యోగం సంపాదించాను. అందుకు.

'అమ్మ లేదు. చనిపోయింది'

నాగుండె కొట్టుకుంది. అమ్మ చావుపరించి చాలా అభిప్రాయాలు అన్నిఉన్నాయి. ఆత్మహత్య—లేదని, కాదని.

అమ్మ చరిత్ర యేం మిగిల్చింది యీ లోకంలో నాలో ఒక స్మృతి మాత్రం విడిచింది.

ఎందుకు చని పోవాలి?

పుట్టడం కానీ బ్రతుకు కోసం కాదని

హెచ్చరించేందుకా?

*

# వేంకటేశ ప్రపత్తి

## సామవేదం జానకిరామశర్మ

౧౬

వేదములతో నగ దాగిన
వేల్పుశత్రు సోమకున్
వేగమె వధించి యు
చేర్చి తయ్యవి భూమికిన్ ।

౧౭

పాలకడలిని చిలికి నప్పుడు
భారమైన గిరీంద్రమున్
లీలనెత్తితి కూర్మమై దయ
పోలగాకడు సంద్రమున్ ।

౧౮

ధరణి దాపగ చుట్టు రక్కసు
దౌష్ట్యముడుప వరాహమై
తిరిగితివికుడి కోపమెంతయు
పఱగనెల్లెడ దూహమై ।

౧౯

బుడుత ప్రహ్లాదునికి దక్కగ
పూనుచును నరసింహతన్
పుడమిగా హిరణ్యకశిపుని
బూదిచేసితి క్రోధతన్ ।

౨౦

బలిని మూడడుగులను వేడుచు
బలిమి పాతాళమునకున్
చలముతో త్రొక్కితివి దైత్యుల
కలగ కాలాశమునలన్ ।

౨౧

పితను జంపిన క్షత్రియుల కో
పించి పలుమఱు చంపుచున్
వెతకి చంపితి పెబ్బురంపడు
విధముగాకడు బలమునన్ ।

౨౨

సీత నెత్తుకుపోయు లంకకు
చేరినట్టి దశాననున్
ఖ్యాతిమీఱగ జాటివారిధి
కపిసమంగతి చానన్ ।